# గణేషుని ఆశీష్షులు అందరిపై ఉండాలి

- అన్ని విఘ్నాలు తొలగి ఆయురారోగ్యాలతో జీవించాలి
- ఎంపీటీసీల సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు కొల్లు పద్మ
- ఇంటి ముందు వరసిద్ధి వినాయక మండపం ఏర్పాటు
- కొల్లు పద్మ పెద్ద కుమారుడు సంపత్ కుమార్ వినూత్న ఆలోచన
- శ్రీనగర్‌లో ఉన్న అన్ని మండపాలకు 179 కిలోల లడ్డూ వితరణ
- 10 కిలోల లడ్డూలను సొంత ఖర్చులతో తయారు చేయించి అందజేత



**శామ్, సెప్టెంబర్20(కెరటం ప్రతినిధి)**

గణేషుని ఆశీష్షులు అందరిపై ఉండాలని, అన్ని విఘ్నాలు తొలగి ఆయురారోగ్యాలతో జీవించాలని, ఎలాంటి విపత్కర పరిస్థితులు రాకుండా అందరికీ మంచి జరిగాలని ఎంపీటీసీల సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు, శ్రీనగర్ సీనియర్ ఎంపిటిసి కొల్లు పద్మ ఆకాంక్షించారు. ఎంపీటీసీల సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు, శ్రీనగర్ సీనియర్ ఎంపిటిసి కొల్లు పద్మ, కొండలరావు దంపతుల ఆధ్వర్యంలో వారి ఇంటి ముందు వరసిద్ధి వినాయక మండపం ఏర్పాటు చేశారు. ఇంటి ముందు వరసిద్ధి వినాయక మండపం కూడా ఎవరిని చందా వసూల్ చేయకుండా ఏర్పాటు చేసి ప్రజలు అందరూ పాల్గొనే విధంగా చేసి ఘనంగా పూజలు నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా విజయ విఘ్నేశ్వరుని చేతిలో లడ్డూకి చాలా ప్రాముఖ్యత ఉంది. ఎందుకంటే నవరాత్రులు పూజలు అందుకొని స్వయంగా ఆ స్వామి చేతిలో ఉన్న లడ్డూని ఎన్ని డబ్బులైనా పెట్టి పాడుకుంటారు. అలా లడ్డూని పాడుకొని ఇంటికి తీసుకొచ్చుకుంటే అంతా మంచే జరుగుతుంది అని గట్టి నమ్మకం. అందుకే కొల్లు కొండలరావు, పద్మ దంపతుల పెద్ద కుమారుడు సంపత్ కుమార్ వినూత్నంగా ఆలోచన చేసి 179 కిలోల లడ్డూలను శ్రీనగర్ పంచాయతీలో ఉన్న అన్ని వరసిద్ధి మండపాలకు, అశోక్ నగర్‌లో ఉన్న మండపాలకు ఇంకా ప్రశాంతి నగర్ మున్సిపాలిటీలలో పెనగడపలో ఇలా అందరికీ తలా 10 కిలోల లడ్డూలను తన సొంత ఖర్చులతో తయారు చేయించి ఇచ్చారు. ఇన్ని కిలోల లడ్డూలను ఇచ్చిన వారికి వారి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలుపుతూ వారి కుటుంబాన్ని ఎల్లవేళలా విజయాలు ఇచ్చే ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము అని ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంతోష్ కుమార్ నాగమణి, పావని, యషిక, లోహితాక్ష్, కియాన్స్, కుమారి, సురేష్, నాగమణి, హంపీ, సోనాక్షి, శైలజ, జయ, పద్మ, వసంత ,ఉమ, జ్యోతి, మాధురి, విజయలక్ష్మి, నీరజ, రేణుక, నందిని, శిరీష, మదు, చందు, శశి, మోహన్, తదితరులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.





# అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు డాక్టరేట్

- పి.విజయ్ కుమార్‌కు అభినందనల వెల్లువ
- నేలకొండపల్లి వాసికి దక్కిన సత్కారం
- హర్షం వ్యక్తం చేసిన కళాశాల గ్రంథపాలకులు, విద్యార్థులు

**శామ్, సెప్టెంబర్20(కెరటం ప్రతినిధి)**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాల్వంచలో గ్రంధాలయ శాస్త్ర విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న పి విజయ్ కుమార్‌కు ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పొందారని ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వై.చిన్నప్పయ్య తెలియజేశారు. ప్రతిష్టాత్మక ఉస్మానియా యూనివర్సిటీ నుండి లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఆర్కే పవన్ కుమార్ పర్యవేక్షణలో ఇన్ఫర్మేషన్ లిట్రసి ప్రోగ్రామ్స్ ఇన్ లైబ్రరీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఇన్ తెలంగాణ ఏ స్టడీ అనే సిద్ధాంత గ్రంథానికి గాను డాక్టరేట్ పొందారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు. విజయ్ కుమార్ 2011లో ప్రభుత్వ జూనియర్ కళాశాల మణుగూరులో పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా మొదటి పోస్టింగ్‌లో జాయిన్ అయ్యారు. 2016లో ప్రమోషన్ ద్వారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాల్వంచలో నియమించబడ్డారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల లైబ్రరీలలో గల సదుపాయాలను ఆన్లైన్ రిసోర్సెస్‌ను లైబ్రరీ



సర్వీసెస్‌ను కళాశాల గ్రంధాలయ అధికారులు ఏ విధంగా విద్యార్థులకు అందిస్తున్నారు. వనరుల సద్వినియోగానికి ఎలాంటి ఆన్లైన్, ఇంటర్నెట్ సేవలను వినియోగిస్తున్నారు అనే అంశాలపై పరిశోధనా గ్రంధాన్ని సమర్పించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గ్రంధాలయాల అభివృద్ధికి విద్యార్థుల ఉన్నత విద్యకు ఉద్యోగ సాధనకు గ్రంథాలయాలను ఎలాంటి సమాచార వనరులను వినియోగిస్తున్నారు ఈ సిద్ధాంత గ్రంథంలో వివరించారు. తన పరిశోధనకు సహకరించిన ఉస్మానియా యూనివర్సిటీ అధ్యాపకులు డాక్టర్ ఎస్ యాదగిరి, డాక్టర్ ఏఎస్ చక్రవర్తి, డాక్టర్ అంజయ్య, ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులకు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రంథపాలకులకు విద్యార్థులకు కృతజ్ఞతలు తెలియజేశారు.



## ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షునిగా అజ్మీర సురేష్ నాయక్

**శామ్, సెప్టెంబర్20(కెరటం ప్రతినిధి)**



ఎన్ఎస్‌యూఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షునిగా కొత్తగూడెం నియోజకవర్గం చుంచుపల్లి మండలం వెంకటేశ్వర కాలని నివాసి అజ్మీర సురేష్ నాయక్‌ను నియమించారు. దీనిలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, భద్రాచలం శాసనసభ్యులు పోదెం వీరయ్య చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. జిల్లా పదవి సురేష్ నాయక్ ఇవ్వడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పేద విద్యార్థుల తరఫున వారి అనేక సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసిన అజ్మీర సురేష్ నాయక్ కాంగ్రెస్ పార్టీ కుటుంబం నుంచి వచ్చి అవే భావజాలంతో పాఠశాల దశలోనే ఎన్ఎస్‌యూఐ తరఫున ప్రభుత్వ హాస్టల్లో కళాశాలలో ఉన్న సమస్యలపై అనేకమార్లు తన గళాన్ని వినిపించారని తెలిపారు. ప్రభుత్వాలపై తన పోరాట ప్రతిమను చూపిస్తూ అంచలంచలుగా ఎదిగి ఈనాడు ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్ష పదవిని పొందడం జరిగిందన్నారు. తన కష్టానికి గుర్తింపుగా వచ్చిన సందర్భంలో చాలా సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా అజ్మీర సురేష్ నాయక్ మాట్లాడుతూ పదవికి తగు న్యాయం చేస్తానని, రాబోయే రోజుల్లో విద్యార్థుల సమస్యలపై పోరాటం చేస్తానని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పనిచేస్తానని తెలియజేశారు. తనపై నమకం ఉంచి ఈ పదవి కట్టబెట్టిన సీఎల్పీ నాయకులు భట్టి విక్రమార్కకి, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరు వెంకట్‌కి, మాజీ ఎమ్మెల్సీ టిపిసిసి ఉపాధ్యక్షులు పోట్ల నాగేశ్వరావుకి, టిపిసిసి సభ్యులు జేబీ శౌరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.




## మురికివాడల నివాసితుల కోసం 'జల్‌పల్లి' పరిధిలో ప్రాథమిక అరోగ్య సేవలు

**హైదరాబాద్, సెప్టెంబర్20(కెరటం ప్రతినిధి)**

యూనివర్సల్ హెల్త్ కవరేజ్ మోడల్‌కు అనుగుణంగా జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని మురికివాడల నివాసితుల కోసం మధ్య ప్రాథమిక ఆరోగ్య సేవలను ఎన్జీవోలు అందుబాటులోకి తెచ్చారు. మహేశ్వరం పరిధిలోకి వచ్చే జల్పల్లి మున్సిపాలిటీలో 28 వార్డులు, 40 మురికివాడలు ఉన్నాయి. ఈ ఏరియాలో జనాభా ప్రధానంగా మైనారిటీలు కలరు. నలభై వేల మంది నివాసం ఉంటున్నారు. ఇందులో 90 శాతం మంది బీపీఎల్ కుటుంబాలు కలవు. తరచుగా వచ్చే వరదలు, దీర్ఘకాలిక, కాలానుగుణ అంటు వ్యాధులకు కేంద్రంగా ఈ ఏరియా ఉంది. రాళ్లతో కూడిన భూభాగాలు కావడంతో స్వచ్ఛమైన తాగునీరు లేదు.

ఆర్ఎంపీలు ఇతర క్వాక్స్‌లు చాలా ప్రదేశాలలో ల్యాండ్‌స్కేప్‌ను కలిగి ఉండటంతో ఉచిత ప్రజారోగ్య సదుపాయాలకు సరిపోకపోవడంతో, చాలా మంది నివాసితులు తమ ఇళ్ల దగ్గర నాణ్యమైన ప్రాథమిక సంరక్షణ చికిత్సను పొందేందుకు కష్టపడుతున్నారు. హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్, సీడ్ యూఎస్ఏ సహకారంతో, అల్ మదీనా హిల్స్ కాలనీలో దాని 8వ ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ కేంద్రాన్ని ప్రారంభించింది. దీంతో జల్‌పల్లిలో 0–3 కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రతి నివాసికి ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ అందుబాటులో ఉంది. ప్రపంచవ్యాప్తంగా డబ్ల్యుహెచ్వో చే సిఫార్సు చేయబడిన యూనివర్సల్ హెల్త్ కేర్ మోడల్ క్రింద ఉంది. హెచ్‌హెచ్ఎఫ్–సీడ్, క్లినిక్‌లు, అధిక నాణ్యతతో కూడిన ఉచిత, పరిశుభ్రమైన పరిసరాలతో కూడిన వైద్య సంరక్షణ, అదనపు సేవల ఏకీకరణ, ఎన్‌సిడి, మినీ ఒటి, డెంటల్, ఆప్తాల్మాలజీ వంటి వాటి నివారణ కలదు.